# కరుణాకర్‌ను ఆదుకుంటాం

- ఆరోగ్యశాఖ మంత్రిని కలిసిన ప్రతాప్
- ఆరోగ్యశ్రీ ద్వారా చికిత్స చేయించేందుకు అంగీకరించిన మంత్రి
- 'సాక్షి' కథనంతో ముందుకు వస్తున్న దాతలు

స్టేషన్‌ఘన్‌పూర్ టౌన్, న్యూస్‌లైన్:

వింతవ్యాధితో బాధపడుతూ నిమ్స్‌లో చికిత్స పొందుతున్న మండల కేంద్రానికి చెందిన నిరుపేద గట్టు కరుణాకర్‌ను ఆదుకునేందుకు ముందుకు వచ్చిన దాతలు గురువార్ఠం సాయంత్రం హైదరాబాద్‌కు తరలివెళ్లారు. పేద కుటుంబానికి చెందిన కరుణాకర్ వింత వ్యాధితో బాధపడుతున్న తీరును వివరిస్తూ 'అచేతనావస్థలో నిరుపేద' అనే శీర్షికన 'సాక్షి' దినపత్రికలో ఈనెల 15న ప్రత్యేక కథనం ప్రచురితం కాగా, దాతలు స్పందించి కరుణాకర్‌ను ఆదుకునేందుకు ముందుకు వచ్చిన విషయం పాఠకులకు విదితమే. దాతలు రాష్ట్ర ఎస్సీ, ఎస్టీ కమిషన్ మాజీ సభ్యుడు రాజారపు ప్రతాప్ (రూ.10వేలు), స్థానిక సెయింట్ థామస్ పాఠశాల ప్రిన్సిపాల్ జాన్‌బన్నీ(రూ. 40వేలు), వ్యాపారి ఎండి.ఖాజామొహినోద్దీన్(రూ.3వేలు), మెకానిక్‌ల సంఘం, ఆటోమోబైల్ సంఘం(రూ. 10వేలు) బాధ్యులు నిమ్స్‌లో కరుణాకర్ సభ్యులను ఓదార్చారు. అనంతరం తాము ప్రకటించిన రూ.63వేల ఆర్థిక సహాయాన్ని బాధితుడి కుటుంబ సభ్యులకు అందించారు. ఈ సందర్భంగా ప్రతాప్ మాట్లాడుతూ నిరుపేద కుటుంబానికి చెందిన కరుణాకర్‌ను ఆదుకోవాలని కోరుతూ ఆరోగ్యశాఖ మంత్రి పితాని సత్యనారాయణను కలిసినట్లు తెలిపారు. కరుణాకర్‌కు వచ్చిన వింత వ్యాధి ఆరోగ్యశ్రీలో లేకపోవడంతో బాధితుడి కుటుంబ సభ్యులు తీవ్ర ఇబ్బందులకు గురవుతున్నారని, ఆరోగ్యశ్రీ ద్వారా చికిత్స చేయించాలని మంత్రి కోరినట్లు





కరుణాకర్ కుటుంబ సభ్యులకు ఆర్థిక సాయం అందిస్తున్న దాతలు (ఇన్‌సెట్‌లో) మంత్రిని కలిసిన ప్రతాప్

స్పందించిన మంత్రి తక్షణమే నిమ్స్ వైద్యులతో మాట్లాడారని, ఆరోగ్యశ్రీ ద్వారా చికిత్స చేసేందుకు ఏర్పాటు చేసినట్లు ప్రతాప్ తెలిపారు. కరుణాకర్‌ను ఆదుకునేందుకు దాతలు మానవతా ఆయన కోరారు. హైదరాబాద్ వెళ్లిన వారిలో గట్టు రమేష్, కొలిపాక సతీష్,

# స్టేషన్‌ఘన్‌పూర్

■ స్టేషన్‌ఘన్‌పూర్

# కరుణాకర్‌కు పలువురి చేయూత

## 'వార్త' కథనంతో ముందుకొస్తున్న దాతలు

స్టేషన్‌ఘన్‌పూర్, మార్చి 17, ప్రభాతవార్త

మండలకేంద్రానికి చెందిన గట్టు కరుణాకర్ అనే యువకుడు వింత వ్యాధితో బాధపడుతుండగా ఆదుకునేందుకు ఒక్కొక్కరుగా ముందుకు వస్తున్నారు. వివరాలు ఇలా ఉన్నాయి. కరుణాకర్ స్థానిక విద్యుత్ సబ్‌స్టేషన్ ప్రాంతంలో టైర్ పంచర్ సెంటర్‌ను పెట్టుకుని జీవిస్తుండగా ఈనెల 7న వింత వ్యాధితో కాళ్ళు, చేతులు ఆడకుండా కావడంతో ఆసుపత్రికి తరలించారు. చికిత్స కోసం రోజు రూ.75వేల చొప్పున ఖర్చు కావడంతో నిరుపేద కుటుంబానికి చెందిన ఆ కుటుంబం చికిత్స చేయించలేక పోతున్నది. ఈవిషయమై 'ఆపన్న హస్తం కోసం ఎదురు చూపులు' అనే శీర్షికన 'వార్త'లో ప్రత్యేక కథనం రావడంతో దయామయ హృదయులు ఆర్థికంగా ఆదుకునేందుకు ముందుకొస్తున్నారు. బుధవారం స్థానిక మండలపరిషత్ కార్యాలయంలో ప్రత్యేక సమావేశాన్ని ఏర్పాటు చేసి మొదటగా రాష్ట్ర ఎస్సీ, ఎస్టీ కమిషన్ మాజీ సభ్యుడు రాజారపు ప్రతాప్ రూ.10వేల విరాళాన్ని అందజేశాడు. అదేవిధంగా సెయింట్ థామస్ పాఠశాల కరెస్పాండెంట్ జాన్‌బన్నీ తనవంతు సహాయాన్ని అందించేందుకు ముందుకు రాగా, లయన్స్‌క్లబ్ పక్షాన ఎండి.ఖాజామోహినుద్దీన్ సహాయం అందించేందుకు హామీ ఇవ్వడం జరిగింది. స్థానిక ఆటోమొబైల్ వ్యాపారులు, మెకానిక్‌లు తమవంతు సహాయాన్ని అందించేందుకు పూర్తి సుముఖతను వ్యక్తం చేశారు. నిమ్స్‌లో చికిత్స పొందుతున్న కరుణాకర్‌ను గురువారం పరామర్శించి సేకరించిన మొత్తాన్నిఅందించనున్నట్లు ప్రతాప్‌తెలిపారు. ఈసందర్భంగా ప్రతాప్, జాన్‌బన్నీ, ఖాజామోహినుద్దీన్‌లు మాట్లాడుతూ ఆర్థికంగా లేక ఇబ్బందులతో ఆసుపత్రి పాలైన కరుణాకర్‌ను ఆదుకునేందుకు చేతనైన సహాయాన్ని అందించాలని కోరారు. ఆయన వెంట డిసిసి కార్యదర్శి జోగు క్రిష్ణ, కొలిపాక సతీష్, గట్టు రమేష్, శ్రీను, గాదె రాములు, చింత ఎల్లయ్య, బిక్షపతి, ఇల్లందుల రాజేందర్‌లు ఉన్నారు.



విరాళాలు జమ చేస్తున్న స్వచ్ఛంద సంస్థలు

# కరుణాకర్ కుటుంబానికి రూ.10 వేల ఆర్థిక సాయం

## 'సాక్షి' కథనంతో ముందుకు వస్తున్న దాతలు



కరుణాకర్ కుటుంబ సభ్యులకు ఆర్థిక సాయం అందిస్తున్న ఆర్య వైశ్య కృష్ణ కార్పొరేషన్ బాధ్యులు

స్టేషన్‌ఘన్‌పూర్ టౌన్, న్యూస్‌లైన్: వింతవ్యాధితో బాధపడుతూ నిమ్స్‌లో చికిత్స పొందుతున్న మండల కేంద్రానికి చెందిన నిరుపేద గట్టు కరుణాకర్‌ను ఆదుకునేందుకు బాధితుడి కుటుంబ సభ్యులకు స్థానిక ఆర్యవైశ్య కృష్ణ కార్పొరేషన్ ఆధ్వర్యంలో శుక్రవారం రూ.10 వేల ఆర్థిక సాయాన్ని అందించారు. పేద కుటుంబానికి చెందిన కరుణాకర్ వింతవ్యాధితో బాధపడుతున్న తీరుపై 'అచేతనావస్థలో నిరుపేద' అనే శీర్షికన 'సాక్షి' దినపత్రికల్లో ఈనెల 15న ప్రత్యేక కథనం ప్రచురితం కాగా దాతలు స్పందించి కరుణాకర్‌ను ఆదుకునేందుకు ముందుకు వచ్చిన విషయం పాఠకులకు విదితమే. ఈ క్రమంలో స్థానిక ఆర్యవైశ్య కృష్ణ కార్పొరేషన్ బాధ్యులు మానవతా దృక్పథంతో స్పందించి కరుణాకర్ కుటుంబ సభ్యులకు రూ.10వేల ఆర్థిక సాయాన్ని అందించారు. పాలకుర్తి శ్రీనివాస్, యం.రవీందర్, ఆర్.శ్రీనివాస్, పి.రామారావు, ఎస్.ఆంజనేయులు, జె.సోమేశ్వర్, కె.వెంకటేశ్వర్లు, కె.మనోహర్ పాల్గొన్నారు.

# అచేతనావస్థలో నిరుపేద..





నిమ్స్‌లో చికిత్స పొందుతున్న కరుణాకర్, (ఇన్‌సెట్‌లో) కరుణాకర్ (ఫైల్)

**అంతుచిక్కని వ్యాధి నిరుపేదను** మంచానపడేసింది. డాక్టర్లు సైతం ఈ వ్యాధిని నిర్ధారించలేకపోతున్నారు. రెక్కాడితే గాని డొక్కాడని తరుణంలో ఇంటి యజమాని మంచాన పడడం ఆ కుటుంబాన్ని కోలుకోనివ్వకుండా చేసింది. వైద్యానికి రోజుకు రూ.85 వేలు ఖర్చవుతుండగా ఇందులో మందులు, ఇంజక్షన్లకే నిత్యం రూ. 14 వేలకుపైగా వ్యయమవుతోంది. ఇది తలకుమించిన భారంగా పరిణమించింది. ఈ నేపథ్యంలో బాధిత కుటుంబ సభ్యులు వైద్యం కోసం కన్నీరు మున్నీరుగా రోదిస్తూ సాయం కోసం అర్థిస్తున్నారు. ఈ వింత జబ్బుకు చికిత్స కోసం 'ఆరోగ్యశ్రీ'లో అవకాశం లేకపోవడంతో దాతల కోసం బాధిత కుటుంబం ఎదురుచూస్తోంది.

- వింత వ్యాధితో మంచానపడ్డ వైనం..
- చికిత్స కోసం రోజుకు రూ.85 వేలు ఖర్చు
- ఆపన్న హస్తం కోసం కుటుంబ సభ్యుల ఎదురుచూపు
- దాతలు ముందుకు రావాలని విజ్ఞప్తి

స్టేషన్‌ఘన్‌పూర్ టౌన్, న్యూస్‌లైన్ :

**మం**డల కేంద్రానికి చెందిన గట్టు కరుణాకర్ స్థానిక బస్టాండ్ సమీపాన టైర్లకు పంక్చర్లు అతికే పనిచేస్తూ కుటుంబాన్ని పోషించేవాడు. భార్య పద్మ కూలీపని చేస్తుండగా కుమారుడు హరీష్ ఆరవతరగతి, కూతురు చైతన్య నాల్గో తరగతి చదువుతున్నారు. దంపతులిద్దరూ కష్టపడి పనిచేస్తూ జీవనం సాగించేవారు. ఈక్రమంలో విధి వక్రించి ఈనెల 3న కరుణాకర్ వింతవ్యాధి బారిన పడ్డాడు. కాళ్లు, చేతులు చచ్చుపడిపోయాయి. తల తప్ప మిగిలిన అవయవాలు పనిచేయడం లేదు. చికిత్సకోసం వైద్యులను ఆశ్రయించగా ఈ జబ్బు వారికే అంతుబట్టలేదు. దీంతో మెరుగైన వైద్యం కోసం బాధితున్ని హైదరాబాద్‌లోని నిమ్స్ ఆసుపత్రికి తరలించారు. అక్కడి డాక్టర్లు కరుణాకర్ జబ్బును వింతవ్యాధిగా గుర్తించి చికిత్స చేపట్టారు. చికిత్స నిమిత్తం రోజుకు రూ.85 వేలు ఖర్చవుతున్నాయి. ఇందులో రోజుకు రూ.14,500తో విలువైన ఇంజక్షన్లు నాలుగు వేయాల్సి వస్తోంది. ఇప్పటికే దాదాపు రూ.5 లక్షలు ఖర్చు చేసినట్లు బాధితుని భార్య విలపిస్తూ తెలిపిం ది. నిరుపేదలమైన తాము ఇంత ఖరీదైన వైద్యం చేయించలేకపోతున్నామని వాపోయింది. దివంగత ముఖ్యమంత్రి డాక్టర్ వైఎస్ రాజశేఖర రెడ్డి ఆధ్వర్యంలో ప్రవేశపెట్టిన ఆరోగ్యశ్రీలో ఈ జబ్బు కు చికిత్స చేసే అవకాశం లేకపోవడంతో అప్పులు చేస్తున్నామని రోదిస్తూ తెలిపారు. ముఖ్యమంత్రి సహాయ నిధి నుండైనా సాయం పొందే అవకాశం లేకపోయిందని కుటుంబ సభ్యులు తెలిపారు. మరో 45 రోజులు నిమ్స్‌లో చికిత్స చేయిస్తే వ్యాధి నయమవుతుందని వైద్యులు తెలిపారని బాధితుని భార్య విలపించింది. నిమ్స్‌లో అచేతనావస్థలో ఉన్న కరుణాకర్‌ను చూసి ఆమె, పిల్లలు కన్నీరుమున్నీరవుతున్నారు. తమ దీన స్థితిని గమనించి వైద్యం కోసం తోచిన ఆర్థిక సహాయం చేయడం ద్వారా నా భర్త ప్రాణాలను రక్షించేం దుకు దాతలు ముందుకు రావాలని ఆమె వేడుకుంటోంది. మానవీయ దృక్పథంతో సాయం చేయదల్చిన దాతలు 9849356389, 9490590611 నంబర్లలో సంప్రదించాలని కరుణాకర్ కుటుంబ సభ్యులు విజ్ఞప్తి చేస్తున్నారు.